## బిఆర్ఎస్‌కు మొదటి విరాళం అందించిన ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్



సిఎం కెసిఆర్‌కు విరాళం అందిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నూతనంగా ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ హైదారాబాదలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం సిఎం కెసిఆర్‌కు తొలి విరాళంగా రూ.1,00116 అందించారు. కార్యవర్గ సమావేశం అనంతరం మొదటి విరాళం అందించిన ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ సిఎం కెసిఆర్ అభినందించారు. ప్రతి ఒక్కరూ పార్టీని మరింత పటిష్టం చేయడానికి ముందుకు రావాలని సూచించినట్లు ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## 60 మంది విద్యార్థులు.. ముగ్గురే ఉపాధ్యాయులు



**నాగల్‌గిద్ద, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల కొరతతో విద్యాప్రమాణాలు దిగజారుతున్నా యని మండలంలోని కారముంగి గ్రామ సర్పంచ్ అనిత గుండేరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సర్పంచ్ అనిత గుండేరావు విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేవలం 3ఉపాధ్యా యులే విధులు నిర్వహిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. స్వంత నిధులు వెచ్చింది ఇద్దరు విద్యావలెంటీర్లను నియమించుకున్నామని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సర్పంచ్ వినతి చేశారు.



భూనిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేస్తున్న దృశ్యం

## 20 మంది గౌరవెల్లి భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ : అదనపు కలెక్టర్

**హుస్నాబాద్,డిసెంబరు9,ప్రభాతవార్త :** మాయమాటలు చెప్పి ముంపు బాధితులు ఎలాంటి మోసాలకు గురి కావద్దని జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి హితవు చెప్పారు.ఇంతకాలంగా వారి మాటలు విని చాలా మోసపోయారని ఇక ముందు అలా కాకుండా ప్రభుత్వం ఇస్తున్న పరిహారాన్ని అందుకుని వారి జీవితాలను సుఖమయం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన గౌరవెల్లి ముంపు బాధితులైన భూనిర్వాసితులు దాదాపు ఇరవైమంది రైతులు హుస్నాబాద్ ఆర్‌డివో కార్యాలయానికి విచ్చేసి సిద్దిపేట అదనపు కలెక్టర్ పిన్నింటి శ్రీనివాసరెడ్డి,ఇంచార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి కంకణాల అనంతరెడ్డి,డిఏవో మామిడాల బిక్షపతి చేతుల మీదుగా రైతులు ఆరు లక్షల రూపాయల చెక్కును అందుకున్నారు.ఈ విషయంపై రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు,హుస్నాబాద్ శాసనసభ్యుల పిలుపుమేరకు రైతులు ముందుకు రావడం హర్షింతగ్గ విషయమని చెబుతూ మిగతా మిగిలిన రైతులు కూడా స్పందించి రావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు.ఇప్పటికే గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్‌రన్ పూర్తి చేయడం జరిగిందని 90శాతం పనులు సైతం పూర్తయిన విషయాన్ని అందరూ తెలుసుకోవాలని రాయిరెడ్డి రాజారెడ్డి చెప్పారు.హుస్నాబాద్ శాసనసభ్యులు రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటారని ప్రకటించారు.మెట్టప్రాంత కరవు రైతాంగానికి గోదావరి జలాలు త్వరమే అందుబాటులోకి వస్తాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఇక్కడి నిర్వాసిత రైతాంగం ఇది మనసులో ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించాలని చెప్పే మాటు విని మోసపోవద్దని రాయిరెడ్డి రాజారెడ్డి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

## అశ్రునయనాల మధ్య భూమన్న అంత్యక్రియలు

**-సంతాపం తెలిపిన ప్రజా గాయకుడు గద్దర్, ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్**



భూమన్న అంతిమయాత్రలో పాల్గొన్న గద్దర్

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** దళిత ముద్దుబిడ్డ తుమ్మ భూమన్న అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందగా శుక్రవారం గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి ఆయన మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ప్రజా యుద్ధనౌక గద్దర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కొండపాక వైస్ ఎంపిపి దేవి రవీందర్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశంలు గ్రామానికి చేరుకొని భూమన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున చేరుకొని భూమన్నకు సంతాపం తెలిపారు. భూమన్న చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ దళిత ఉద్యమాన్ని ఈ తరానికి పరిచయం చేసిన గొప్ప నాయకుని గొంతు మూగపోవడం జీర్ణించుకోలేకపోయారు. చదువుకున్నప్పటి నుండి దళితుల ఐక్యత కోసం తనవంతు కృషి చేసిన భూమన్న అకాల మరణం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో దళిత ప్రజా సంఘాలతో కలిసి పాల్గొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘాన్ని స్థాపించి అంబేద్కర్ భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్ళిన గొప్ప మేధావి అన్నారు. కాగా గ్రామంలో భూమన్న అంతిమయాత్ర శుక్రవారం సాయంత్రం జరుగగా ప్రజా యుద్ధనౌక గద్దర్, దళిత సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భూమన్న అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు ఏగొండస్వామి, మైస రాములు, తుమ్మ శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య, జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చిప్పల యాదగిరి, శ్రీగిరిపల్లి దళిత సంఘాల నాయకులు చిత్ర ఆర్ట్ నర్సింలు, కుమార్, యాదగిరి, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

## పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అధికారులకు సూచన**



మాట్లాడుతున్న పంచాయతీ రాజ్ డీఈ పాండురంగారావు

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి ద్వారా ఎంపికైన పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులతో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సమీక్షా సమాశంలో ఆమె మాట్లాడారు. మన ఊరు-మన బడి ద్వారా చెసిన పనులకంటే తక్కువ బిల్లులు వస్తున్నాయని పట్టణ సర్పంచి రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేపడితే అధికారులు త్వరితగతిన బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో లక్షలాది రుపాయలు వెచ్చించి పనులు చెస్తున్నప్పటికి బిల్లులు చెల్లించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని పంచాయతీ డీఈ పాండు రంగారెడ్డిని ధర్పల్లి సర్పంచి సిద్దిరాంరెడ్డి ప్రశ్నించారు. ఎస్టిమెషన్ ప్రకారం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఈజీఎస్ ద్వారా వచ్చే నిధులు చెల్లించడంలో ఆలస్యం జరుగుతుందని డీఈ తెలిపారు. మన ఊరు-మన బడి కింద మంజూరైన నిధులను మాత్రం ఎంబి రికార్డు చేసి వెంటనే డబ్బులను చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు.మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్ రెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంఈవో యాదగిరి, పీఆర్ఎఈ విజయ్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు పాలొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ

## ఘనంగా జన్మదిన వేడుకలు

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్‌చేసి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియాగాంధీని రాష్ట్ర ప్రజలు ఎవరూ మరిచిపోలేరన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే ప్రజా సంక్షేమ పరిపాలన జరుగుతుందని, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాహిద్‌ఖాన్, గుండు లక్ష్మణ్, మహంకాళి చంద్రయ్య, మల్లారెడ్డి, జిల్లా మల్లేశం, మహిపాల్, భారీఖాన్, స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

**సిద్దిపేటలో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజల అరు దశాబ్దాల కల నేరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందని డిసిసి ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచ ంద్ర వర్మ అన్నారు. సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి బాల సదానంలోని పిల్లలకు పండ్లు, బ్రేడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సోనియాగాంధీ దేశానికి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. రెండు సార్లు ప్రధాని పదవీ త్యాగం చేసిన ఘనత కూడా సోనియాగాంధీదేనన్నారు. ప్రతి ఒక్కరూ సోనియాగాంధీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు కలిమొద్దీన్, షాబుద్దీన్, మున్నా, శ్రీనివాస్, వెంకన్న, చిరంజీవి, పద్మ, మమత, సీతాబాలు, దాస అంజయ్య, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

యూత్ కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు వహబ్ అధ్వర్యంలో సోనియాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అభయ జ్యోతి వికలాంగుల మన వికాస కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ కలిమొద్దీన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ముస్తాక్ మున్నా, అజ్మత్, సలీమ్, శివ, ప్రతాప్, జయంత్, ఇమ్రాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బెజ్జంకిలో..**

కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శానాగొండ శ్రావణ్, గూడెల్లి శ్రీకాంత్, ప్రభాకర్, శంకర్, ఐలయ్య, మానాల రవి, దోనె వెంకటేశ్వరావు, శీలం నర్సయ్య, రొడ్డ మల్లేశం, ఉపేందర్, మంద శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో..**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, గాంధారి నరేందర్‌రెడ్డి, రేపకా తిరుపతి, లింగాల కృష్ణ, కసర్ల నర్సింలు, ఉప్పలయ్య, అఖిల్‌గౌడ్, మల్లేశంగౌడ్, రాజు, సుధాకర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో..**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నంగునూర్ గ్రామశాఖ అధ్యక్షులు అనరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ, యాదగిరి యాదవ్, ముస్తాల యాదగిరి, గౌరబోయిన సంపత్, జంగిటి శీను, దాసరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

మండల కేంద్రంలోని కొమురవెల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురువయ్యగౌడ్ అధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, నాగమల్ల శ్రీనివాస్ పోతుగంటి రవి, లింగంపల్లి సుధాకర్, బాలయ్య, ప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్, ఐలేనిగౌడ్, శ్రీకాంత్,నరేందర్, అశోక్, శ్రీనివాస్,రమేష్, రాజు, నర్సింలు, మల్లయ్య, లింగం, గణేష్, శేఖర్, పర్శరాములు, దేశిరెడ్డి,లింగం, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో..**

**కొండపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి వచ్చే యేడాది సోనియా గాంధీ పుట్టిన రోజు కనుకగా ఇస్తామని కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, కుకునూరుపల్లిలో కుకునూనుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు విరపాక శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెలికట్ట క్రాస్‌రోడ్డులో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్‌చేసి, స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హిమచల్ ప్రదేశ్‌లాగా తెలంగాణలో సైతం రాబోవు ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని అశభావం వ్యక్తం చేశారు.పార్టీని అధికారంలోకి తెవడానికి కార్యకర్తలందరు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్రుపుల మల్లేశం, పర్శరాములు, ఉప సర్పంచ్ నర్సింగరావు, రెడ్డబో యిన రవీందర్, మంగోల్ వీరేశం, పిఏసిఎస్ డైరెక్టర్ బారి, దాసరి సా వ్వమి, కనకయ్య, శేఖర్, శీను, అంజయ్య,పెరుగు తిరుపతి, బ్రహ్మం, మహెష్, శ్రీను, వేణు, రాజు, సుధాకర్, కనకయ్య పాల్గొన్నారు.



నంగునూర్‌లో సోనియాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



బాల సదానంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఓబీసీ సెల్ చైర్మన్ సూర్యవర్మ



కొమురవెల్లిలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పోలీసుల పహారా మధ్య
# గౌరవెల్లి పనులు పునః ప్రారంభం

**అక్కన్నపేట,డిసెంబరు9,ప్రభాతవార్త :** లాఠీచార్జిలతో గత కొంత కాలం క్రితం అట్టుడికిన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు నిలిచిపోయి గోదావరిజలాలు గౌరవెల్లి నేలను ముద్దాడకుండా అక్కడి నిర్వాసిత రైతాంగం ఉద్యమానికి తెరలేపి పనులకు ఆటంకం కల్పించడంతో ఇంతకాలం నిలిచిపోయిన పనులకు ఎట్టకేలకు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ ఒత్తిడితో రాష్ట్రమంత్రి తన్నీరు హరీష్‌రావు స్పందించి బాధ్యత తీసుకుని ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి నిర్వాసితులకు అందచేయాలని ఆదేశాలు ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పునఃప్రారంభం చేయించారు.ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు శుక్రవారం గౌరవెల్లి కట్టకు చేరకుని పనులను ప్రారంభించారు.ఈ విషయంఒ ప్రాజెక్టు పనులను తిరిగి నిర్వాసితులు ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకునే వీలులేకుండా ఉండేందుకు పోలీసులు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సమక్షంలో భారీ ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టి పోలీస్‌ల పహారా మధ్య పనులను అధికారులు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో పనులు నిర్వహించాల్సిన వారి వాహనాలకు అధికారులు పూజా కార్యక్రమాలు చేపట్టి మండలంలోని కుందనవానిపల్లి మార్గంలోని కట్టను మూసివేసే పనులను ముందుగా చేపట్టారు.కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్,చేర్యాల సిఐ శ్రీనివాసరెడ్డి హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీదర్ ,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌లు బందోబస్తును చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



సోలీసుల పహారా నడుమ గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించిన అధికారులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా లీగర్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి హనుంతరావు

## పిల్లలు చట్టబద్ధమైన హక్కులను తెలుసుకోవాలి

**లీగర్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి హనుంతరావు**

**రామచంద్రాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** లింగంతో సంబంధం లేకుండా పిల్లలు తమ చట్టబద్ధమైన హక్కులు, విధులను తెలుసుకోవాలని తదనుగుణంగా తమ విధులను నిర్వర్తించాలని సంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి సినియర్ సివిల్ జెడ్జికమ్ సెక్రటరీ జె హనుమంతరావు తెలిపారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ఫిర్యాదుల పరిష్కారానికి తగిన అధికారులను సంప్రదించాలని సూచించారు. బాలల హక్కులపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి అన్ని ఆటంకాలను పక్కనపెట్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఎ రామ్ ప్రసాద్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధులు, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తద్వారా వారికి తగిన నివారణలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు న్యాయమూర్తికి ప్రిన్సిపాల్ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా చిన్నారులపై జరుగుతున్న ఆఘాయిత్యాలపై విద్యార్థులు స్కిట్‌కు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు శ్రీవాణి అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల పాక దగ్ధం.. పశువు సజీవ దహనం

**కాలి బూడిదైన వ్యవసాయ పనిముట్లు**

**చిన్నకోడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామానికి చెందిన చల్లారపు శ్రీనివాస్‌రెడ్డి పశువుల పాకకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించడంతో పశువుల పాకలో ఉన్న ఒక పశువు సజీవ దాహనమైన సంఘటన గురువారం రా త్రి జరిగింది. అలాగే మరో పశువు 60 శాతం కాలిపోయి మృత్యువుతో కొట్టుమిట్టడుతుంది. పశువుల పాకకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించడంతోనే ఈ సంఘటన జరిగిందని బాధితుడు తెలిపారు. పశువుల పాకలో ఉన్న వ్యవసాయ పనిముట్లు సైత ం పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి కోరారు. సంఘటన స్థలాన్ని రైతు సంఘం నాయకులు వెంకట్‌రాజు, దుర్గారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.

# బర్ధీపూర్‌లో నేత్ర పర్వంగా లక్ష దీపోత్సవం

**ఝరాసంగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని బర్ధీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమం భక్తులతో పోటెత్తింది. దత్త జయంతిని పురస్కరించుకుని ఆశ్రమంలో రాత్రి నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది. ఆశ్రమంలో లక్షదీపాలను వెలగించడం ఆచారంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన దండకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధిపతి వైరాత్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ మాట్లాడుతూ ఏ ఇంట్లో దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో ఆ ఇంట్లో శ్రీమహాలక్ష్మి నివాసం ఉంటుందన్నారు. లోకకళ్యాణార్థం బర్ధీపూర్‌లో ప్రతి సంవత్సరం లక్ష దీపోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు ఆశ్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్, భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ ఇంచార్జి జంగం గోపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతిస్వామిలు ప్రత్యేకంగా నిర్మించిన అద్దాల మేడను వేద మంత్రాలు, మంగళవాయిద్యాలు, హరహర శంబో శంకర్ నామస్మరణల మధ్య వల్లిస్తుండగా ప్రారంభించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...**

దత్త జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్, కర్ణాటకలోని బీదర్, బెంగళూరు ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన నృత్యాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. దత్తజయంతి ముగింపును పురష్కరించుకుని శుక్రవారం శ్రీదత్తాత్రేయ స్వామి పల్లకి సేవ కార్యక్రమం భక్తులను భక్తిసాగరంలో ముంచింది. గ్రామానికి చెందిన మహిళలు నిండు కలశాలతో పల్లకికి స్వాగతం పలికారు. పల్లకి సేవ ఊరేగింపులో కర్ణాటకలోని చాంగ్లేర్‌కు చెందిన కళాకారులు వేసిన దండకాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయమాత, ఆశ్రమ ఉత్తరాధికారి డాక్టర్ సిద్దేశ్వర స్వామి, ఆనందగిరి మాత, నందిని మాత, శివశంకర్ స్వామి, తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బర్ధీపూర్‌లో లక్ష దీపోత్సవాలను వెలిగించిన భక్తులు


తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**రామాయంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** రైతుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రామాయంపేటలో బిజెపి కిసాన్ మోర్చా ఆద్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఏక కాలంలో మొత్తం రుణాలు రుణమాఫీ చేస్తామని అన్నారని వెంటనే చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ సక్రమంగా చేయాలని యూరియా ఉచితంగా ఇవ్వాలని, దరణి పోర్టల్ ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని, పంట నష్టపోతే రైతులకు ఫసల్‌బీమా అమలు చేయాలని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సంగయ్య, బిజెపి పట్టణ అద్యక్షుడు శంకర్‌గౌడ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, నాయకులు వెల్ముల సిద్దరాములు, దయానంద్‌రెడ్డి, శేఖర్, పోచమ్మల శ్రీనివాస్, రమేష్, అక్కన్నపేట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్నిరంగాల్లో ముందుండాలి

### జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్


మాట్లాడుతున్న మోహన్

**నర్సాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** దివ్యాంగులు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల పొందేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిదంగా పెన్షన్, సదరం సర్టిపికెట్ లేనివారు వికాస కేంద్రంలో పొందాలని సూచించారు. దివ్యాంగుల దినోత్సవం సంబరాల్లో భాగంగా ఏపిఎం గౌరిశంకర్ జన్మదినాన్ని దివ్యాంగులు దీపికా, స్వాతి లచే కేక్ కట్ చేయించి గౌరిశంకర్ అందరితో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మోహన్ తో పాటు ఏపిఎం గౌరిశంకర్, సిసి లు సమత, ప్రవీణ, బాగ్య, దేవిసింగ్, రవిందర్, అకౌంటెంట్ మల్లేషం, ఆపరేటర్ సురేశ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కేంద్రం సిబ్బంది సుజాత, స్వప్న, కమలమ్మ ,పిల్లలు శ్రీకాంత్, రాజ్యలక్ష్మి, ఆరీప్, రాధికా పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి ఆవిర్భావం..మెదక్‌లో సంబరాలు


జెండాను ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీ భారత రాష్ట్ర సమితిగా ఆవిర్బావం కావడంతో మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయం వద్ద టపాకాయలను కాల్చారు. నాయకులు మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మెదక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ పురం వెంకటనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, సమీయోద్దీన్, పట్టణ కార్యదర్శి గడ్డమీది కృష్ణాగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, డిసెంబర్9 ప్రభాతవార్త:** రంగంపేట మండల సాధనే లక్ష్యంగా మండల పరిధిలోని రంగంపేట బస్టాండ్ వద్ద ఈ నెల 11న ఆదివారం ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను మెప్పించి, ఒప్పించి రంగంపేటను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతున్నామన్నారు. దీక్ష స్వార్థ రాజకీయ లబ్ధికోసం చేయడంలేదని, రంగంపేట చుట్టుపక్కల గ్రామాలకు అధికారులు అందుబాటులో ఉండి పనులు చేసుకోవడానికి తెలిపారు. రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలు దీక్షలో పాల్గొనాలని కోరారు. రంగంపేటను మండల కేంద్రంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రకటించాలని కోరుతున్నామన్నారు.

## 12వ తేదీన తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ పోటీలు

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన సోమవారం మెదక్ పట్టణంలోని స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో 8వ తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్-2022 జిల్లా స్థాయి పురుగు పందెం పోటీలు ఉంటాయని మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకటరమణ, ఎ.మధుసూదన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మెన్ అండ్ ఉమెన్స్, అండర్-20, 18, 16 బాల బాలికలకు పరుగు పందెం పోటీలు ఉంటాయని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 18వతేదీన మహబూబాబాద్‌జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా వయస్సు ధృవీకరణపత్రం లేదా ఎస్ఎస్‌సీ మెమో వెంట తీసుకురావాల న్నారు. ఇతర వివరలకు 9963005540 నెంబర్‌లో సప్రందించాలని సూచించారు.

## ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ వైర్లు

### పట్టించుకోని విద్యుత్

**అల్లాదుర్గం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో ప్రమాదకర హై టెన్షన్ విద్యుత్ వైర్లను అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మాం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాహసిల్దార్ కార్యాలయం, పశువుల దావకాన, తదితర కార్యాలయాలు, శ్రీవీరబ్రహ్మాం గుడి, నివాస, పరిసరాల ప్రాంతాలగుండా ప్రమాదకరంగా తక్కువ ఎత్తు కలిగిన విద్యుత్ స్తంభాలు కలిగి ఉన్నాయి. చెట్ల కొమ్మలు తగిలేవిధంగా ఉండి ప్రమాదకరంగా కలిగి ఉన్న ఇట్టి స్తంభాలను గతంలో వేరే ప్రాంతానికి షిప్టు చేయమని విద్యత్ అధికారులను ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, కనీసం నేషనల్ హైవే పక్కనగల ఎక్కువ ఎత్తుగల టవర్ స్తంభాలకు వెంటనే షిప్టు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు సూచించినప్పటికి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైన విద్యుత్ అధికారులు మెద్దునిద్రనుండి మెల్కొని ఈ ప్రమాదకరమైన స్థంభాల భారీ నుండి ప్రజలకు రక్షన కల్పించాలని అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మాం, స్థానికులు సంబంధిత విద్యుత్ అధికారులకు కోరాతున్నారు.


పెద్దశంకరంపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మెదక్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# తెలంగాణ దేవత సోనియాగాంధీ...

**రామాయంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి అన్నారు. శుక్రవారం మెదక్ చౌరస్తా వద్ద కేక్‌కట్ చిసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలుగౌరవించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు. తెలంగాణ కోసం ధైర్యంగా ముందుకు వచ్చి ప్రత్యేక రాష్ట్ర ఇవ్వడం ఒక్క సోనియాగాంధీకే దక్కిందన్నారు. కేవలం కొంతమంది నాయకులు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వారి స్వలాభాలకు మాత్రమే తెలంగాణ పేరు వాడుకోవడం జరుగుతుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, నాయకులు చింతల స్వామి, శివకుమార్, బైరం కుమార్, సాల్మాన్ రాజు, కుంట రాకేశ్, మధుగౌడ్, భాను, జీడిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రామాయంపేటలో మిఠాయిలు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దశంకరంపేటలో...**

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, రాజేందర్‌గౌడ్, రాయని మధుసూదన్, రఘుపతిరెడ్డి, రామచందర్, సాయిలు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మెదక్‌లో...**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టపాసులు కాల్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2023లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియా గాంధీకి కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ రాజలింగం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, మైనార్టీ నియోజకవర్గం కన్వీనర్ ఇస్మాయిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజోద్దీన్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు భూపతి యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభాకర్, సంజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌గౌడ్, చందు, సాయిబాబా, వెంకట్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆదిల్ పాషా, నాగరాజు పాల్గొన్నారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

### మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి జంగం శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజీఎస్ సిబ్బంది విధులు సక్రమంగా చేపట్టడం లేదని, ఈ కేవైసీ చేయించడంలో రైతులకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో చేపడుతున్న సమావేశాలకు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం లేదని, చీలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ట్యాంకర్ల బిల్లులు చెల్లించాలని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రికి 30 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు మంత్రికి, ఎమ్మెల్యేకు నివేదించామని ఎంపీపీ తెలిపారు. ప్రభుత్వాసుపత్రిల ప్రసవాల సంఖ్య పెరగడంపై వైద్య సిబ్బందిని అభినందించారు. మండలంలోని పాఠశాలలకు మన ఊరు-మన బడి పథకం కింద రూ.5 కోట్ల 30 లక్షల నిధులు మంజూరయ్యాయని, పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉనీసా, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీవో రియాజుద్దీన్, ఎంపీటీసీలు దత్తు, రామోదర్, రాజనాయక్, స్వప్న, వీణ, సర్పంచులు రాములు, ప్రకాష్, సుధాకర్ పాల్గొన్నారు.

## గుంతల మయంగా మారిన రోడ్డుకు మరమ్మతు చేపట్టండి : ఎంపిపి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** వరంగల్ జాతీయ రహదారిపై అవుశాపూర్ వద్ద గుంతల మయంగా మారిన సబ్‌రోడ్డును సంబంధిత అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. వరంగల్ జాతీ య రహదారిపై అవుశాపూర్ వద్ద పాడైపోయిన రోడ్డును అధికారులతో కలిసి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ప్రధాన రహ దారికి గల సబ్ రోడ్డు ఇరువైపుల గుంతల మయంగా మారి పాడైపోయిం ది. దీంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎంపీపీ జాతీయ రహదారి నిర్వ హకుల దృష్టికి తీసుకెళ్లారు. వారితో కలిసి రోడ్డును ఎంపీపీ పరిశీలిం చారు. గుంతల మయంగా మారిన రోడ్డుతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పూర్వ వైభవం

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 9, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే పూర్వ వైభం వస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నా రు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్త చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధా నాలపై ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకన ఇందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ఆయన పెర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కేవలం పార్టీ వారికే మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందజేయాలి కాలి కేవలం అధికారంలో ఉన్న పార్టీ నాయకులను కట్టబెట్టడం పరికాదని అన్నారు.

## గవర్నర్ దత్తాత్రేయను సన్మానించిన ప్రతాప్ రెడ్డి

**శంకర్‌పల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని క్రిస్టల్ వెంచర్‌లో నివాసం ఉంటున్న (కొండ ్కల్ గ్రామానికి చెందిన) చేవెళ్ల అసెంబ్లీ బీజేపీపార్టీ కన్వీనర్ కొలన్ ప్రతాప్‌రెడ్డి స్వగృమంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ప్రతాప్‌రెడ్డి దంపతుల ను ఆశీర్వదించడం జరిగింది. గవర్నర్‌ను ప్రతాప్‌రెడ్డి దంపతులు సత్కారిం చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు అంజనికుమార్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మా రెడ్డి, చేవెళ్ల బీజేపీపార్టీ ఇంచార్జీ కంజర్ల ప్రకాష్, సెన్సర్ బోర్డు సభ్యులు జం గారెడ్డి, ఎల్.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.నర్సింహ్మారెడ్డి, సి.జై రాంరెడ్డి, ఎన్.నర్సింహ్మారెడ్డి, శంకర్‌పల్లి, చేవెళ్ల మండల అధ్యక్షులు పాండు రంగారెడ్డి, రాములుగౌడ్, శంకర్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆర్.నరేష్ కుమార్, బీజేపీ నాయకులు వీరేందర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘట్‌కేసర్‌లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** దేశంలో బిజెపికి ఎదురులేదని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ తిరిగి విజయం సాధించడంతో మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహంవద్ద నాయకులు మిఠాయిలు తినుపించుకొని సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో దేశప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గుజరాత్‌లో బిజెపిని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఇబ్బందులు పెట్టొద్దు

### ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్‌రెడ్డి

**పాపన్నపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి చెక్కులు అందించే విషయంలో రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేయవద్దని ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిపి అధ్యక్ష తన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిం చారు. సభలో మండల సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు పలు సమస్యలపై వాపోయారు. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ ప్రజలకు ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. కొత్తగా విధుల్లో చేరిన తహసీల్దార్ మహేందర్‌కు ఎంపిపి పలు సూచనలు చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని డాక్యా తండా సర్పంచ్ హీరాలాల్, ఎంకేపల్లి సర్పంచ్‌న మల్లేవంలు విచారం వ్యక్తం చేశారు. మండలంలో 25 మిషన్ కాకతీయ పనులు పెండింగ్‌లోఉన్నాయని, ఆయా గ్రామాల సర్పంచులు స్పందించి పనులను పక్షం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ ఏఇ సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో చేపట్టిన పనులకు బిల్లులు సరిగ్గా రావడం లేదని, బిల్లులు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస, సొసైటీ చైర్మన్ మల్లేశం, కో-ఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు చందనరెడ్డి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు


మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

## మన ఊరు-మన బడి పనులను డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలి : ఎంఇవో

**కొల్చారం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో పనులను డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని ఎంపీపీ మంజుల, మండల విద్యాధికారి నీలకంఠం, ఇరిగేషన్ ఏఈ మహేష్, పంచాయితీ రాజ్ డీఈ అమరేశ్వర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి నీలకంఠం అధ్యక్షతన మన ఊరు-మన బడి పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇరిగేషన్ ఏఈ మహేష్, పంచాయితీ రాజ్ డీఈ అమరేశ్వర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలో 16 పాఠశాలలు మన ఊరు-మన బడి పథకం కింద ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని అధికారులు అన్నారు. అనంతరం ఎనగండ్ల సర్పంచి వీరారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు సిఫారసు చేశామని అన్నారు. కానీ ఇంత వరకు మధ్యాహ్న భోజనం అక్షయ పాత్ర ద్వారా రావడం లేదని మండల విద్యాధికారి నీలకంఠం దృష్టికి తెచ్చారు. అనంతరం మండల విద్యాధికారి నీలకంఠం, డీఈ అమరేశ్వర్‌లు మాట్లాడుతూ మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల ఎంపిక ఓ వరం అని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కొల్చారం, చిన్నఘనపూర్ మోడల్ పాఠశాలలు కావడంతో త్వరలో పాఠశాలలకు ఫర్నీచర్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, పంచాయితీ ఏఈ ఇర్ఫాన్, సర్పంచులు, విద్యా కమిటీ చైర్మన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తులు


వనదుర్గా మాతను దర్శించుకుంటున్న న్యాయమూర్తుల

**పాపన్నపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను మెదక్ జిల్లా న్యాయాధికారులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మెదక్ జిల్లా న్యాయాధికారిణి లక్ష్మీ శారత, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, జూనియర్ సివిల్ జడ్జి దీటా లాల్ చంద్‌లను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు న్యాయాధికారులు, న్యాయవాదాలను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోజ్య గిరిజన తండాకు చెందిన గుగులోత్ సర్వన్ పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో కుటుంబీకులు నిరాశ్రయులైన విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త రూ. 5 వేల ఆర్థిక సహాయంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగింది. అదే తండాకు చెందిన దనావత్ సామ్య అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త బాధితుల ఇంటికి వెళ్లి రూ. 5 వేలతోపాటు నిత్యావసర వస్తువులు అందజేశారు. మహేష్‌గుప్త వెంట సర్పంచులు రాజు నాయక్, రంగీల అంజనేయులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవినాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు ఉన్నారు. ఫోటోరైటప్: అల్లాదుర్గం 1: అల్లాదుర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు


సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**అల్లాదుర్గం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అల్లాదుర్గం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగ కేక్ కట్‌చేసి ఒకరికొకరు పంచుకుంటూ సోనియాగాంధీకి జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతూ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ తన జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహనీయురాలని ఆమె వల్లనే తెలంగాన రాష్ట్రం మన తెలంగాణ ప్రజలకు సిద్ధించిందని అన్నారు. సోనియా గాంధీ ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గోండ్ల రవి, చోటు, తరుణ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి

### డాక్టర్ నారాయణరావు

**కంగ్టి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెలంగాణ ట్రైబర్ వెల్ఫర్ రెసిడెన్షియల్ లో విద్యార్థులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం రసాయనాలతో తయారు చేసే పదార్థాలను ప్రతిరోజు వినియోగిస్తున్నామని, మనం తినే ఆహారంలో రసాయన పదార్థాలు వేస్తున్నారని, నిత్యం మనం కల్తీ అయిన ఆహారాన్ని స్వీకరిస్తున్నామని, ఆ కల్తీ అయిన ఆహారం ద్వార ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు తరుచువస్తున్నాయని విద్యార్థులకు తెలిపారు. కొందరు విద్యార్థులు పాఠశాల సమయాలలో ఇంటి భోజనం తినకుండా రోడ్లపై దొరికే ఫాస్ట్‌ఫుడ్ ఆహారాన్ని తీసుకోవడంతో రోగాల భారిన పడుతున్నారని ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా విద్యార్థులకు ఆయుర్వేద మందులపై అవగాహన కల్పించి, పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించి ఉచిత ఆయుర్వేద మందులను అందజేసి, ఆయుర్వేద కరదీపికలను అందజేశారు. నిత్యం యోగా, వాకింగ్, రన్నింగ్ చేసుకుంటు ఉంటూ మనవునికి ఆరోగ్యం ఎంతో నిలకడగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ నారాయణ రావు, రెసిడెన్షియన్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ


విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న డాక్టర్ సంతోష్‌కుమార్

**చేర్యాల,డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను డాక్టర్ సంతోష్‌కుమార్ ఎంబీబీఎస్, శుక్రవారం పంపిణి చేశారు. స్థానిక పట్టణంలో ఉన్న గాంధీచౌరస్తా వద్ద అక్షర హాస్పిటల్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా 165 మంది విద్యార్థులకు వస్తువులను అందించారు. అనంతరం డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు అందిరి సహకారంతో మరెన్నో చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య, ప్రభాకర్, చంద్రమౌళి, హాస్పిటల్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, గంగాధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సిర్సనగండ్ల గ్రామానికి చెందిన చిటుకుల శంకర్‌రెడ్డి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ టిపిసిసి డెలిగెట్ సభ్యుడు జస్వంత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 5 వేలు అర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను ఒదార్చరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదరికం అనే రోగం అతి ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో గణపతిరెడ్డి, కొండపాక విజయ్‌కుమార్, సుదర్శన్, వడ్డకొండ రవి, నాగరాజు, క్రావణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లంపల్లిలో సిసి రహదారులకు భూమిపూజ


సిసిరహదారులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**అక్కన్నపేట,డిసెంబరు9,ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ తన కోటా నుండి కేటాయించిన ఐదులక్షల రూపాయల నిధులతో గ్రామంలోని పెద్దమ్మతల్లి గుడివెనక వీధిలో సిసి రహదారి నిర్మాణానికి గాను అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూనాయక్,జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగశ్రీనివాస్,సర్పంచ్ మార్క తిరుపతి శుక్రవారం నాడు భూమిపూజ నిర్వహించారు.కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెసరు సాంబరాజు,ఎంపిటిసి వేముల శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ మ్యాక నారాయణ,టిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు పుల్లూరి శ్యాం,మండల సోషల్‌మీడియా కన్వీనర్ మిట్టపల్లి రాజు, వార్డుసభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి**


సిఐటియు మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** సిఐటియు తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పరిధిలోని రాణే పరిశ్రమ ఆవరణలో కార్మికులకు సిఐటియు సభల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ విధానాల వల్ల ఉద్యోగ, కార్మిక వర్గాలు ఉపాధి కోల్పోతున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమానయానం, బ్యాంకులు, మైనింగ్, బొగ్గు గనులు, స్టీల్ లాంటి సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులైన అంబానీ, ఆదాని లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ ప్రజల సంపదలను దోచిపెడుతున్నారన్నారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో సిద్దిపేటలో నిర్వహించే సిఐటియు రాష్ట్ర మహాసభలను 33 జిల్లాల కార్మిక వర్గ ప్రతినిధులతో పాటు ఇతర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాణే వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, యూనియన్ నాయకులు మల్లయ్య, కృష్ణ, శివయ్య, రమేష్, ఎల్లయ్య, సంతోష్, నర్సింలు కార్మికులు పాల్గొన్నారు.

### దరణీ పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

**కొండపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని బిజెపి కిసాన్ మోర్చ కొండపాక మండల శాఖ ఉపాధ్యక్షుడు గడ్డమిది రామస్వామి అధ్వర్యంలో డిప్యూటి తహసీల్దార్ నీలిమాకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధరణీ పోర్టల్‌ను రద్దు చేయాలని, రైతులకు హామీ ఇచ్చిన విధంగా రుణమాఫీ చేయాలని, పసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఉనూగురి సురేష్, అరెపల్లి లింగం, వడ్డకొండ శ్రీహరి, తిరుపతి, పాండు, శంభయ్య, కుమార స్వామి, మల్లయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్న సన్నిధిలో మూల విరాట్ దర్శనం నిలిపివేత

**కొమురవెల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం ఈనెల 18న నిర్వహిస్తుండడంతో స్వామి వారి సన్నిధి లో స్వామి వారికి అమ్మవార్ల మూల విరాట్‌కు అలంకరణ చేయనున్న నేపథ్యంలో ఈనెల 12 నుంచి 18 ఉదయం 6 గంటల వరకు మూల విరాట్ దర్శనం నిలిపి వేయడం జరుగుతుందని అలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. మూల విరాట్ దర్శనం నిలిపి వేసి అర్థ మండపం నందు ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. తిరిగి 18న ఉదయం 6 గంటల నుంచి స్వామి వారి కళ్యాణం రోజున మూల విరాట్ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జ్యోతి కృష్ణ

**దుబ్బాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** దుబ్బాక నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చింతల జ్యోతి కృష్ణ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకు శక్తి మించి శ్రమిస్తానని తెలిపారు. తనను దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జడ్పీటిసి రవీందర్‌రెడ్డి, ఎంపిపి పుష్పలత, మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్లు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సోనియాగాంధీ సేవలు ఆదర్శనీయం


ఆసుపత్రిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ

**హుస్నాబాద్,డిసెంబరు9,ప్రభాతవార్త :** భారత కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా హుస్నాబాద్ సోషల్‌మీడియా ఇంచార్జి కూన విశ్వతేజ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ హసన్‌ల చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,ఎదూరి బ్లాస్టినా,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోనగిరి రజిత,హుస్నాబాద్ పట్టణ కౌన్సిలర్లు వల్లపు రాజు,పున్న లావణ్యసది,భూక్య సరోజన,నాయకురాలు పచ్చిమట్ల రాధ,జిల్లా బాధ్యులు రమాదేవి,హుస్నాబాద్ కిషాన్‌సెల్ అధ్యక్షులు హనుమాండ్ల శ్రీకాంత్‌రెడ్డి,బిసిసెల్ అధ్యక్షులు పోతుగంటి బాలయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాజుల చంద్రయ్య, నాయకులు వెన్న రాజు,బొగోని శ్రీనివాస్, బూరుగు కిష్టస్వామి,జవహర్‌లాల్,ఎదునూరి సుదాకర్, బూరుగు సతీష్,మైల కొమురయ్య,గుడాల నాగులు, మారుపాక గణేష్,ఇజ్జగిరి అనిల్,వేల్పుల సంపత్, కమల హాసన్, నగేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో ..**

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహంవద్ద సర్పంచ్ ముత్యాల సంజీవరడ్డి ఆధ్వర్యంలో సోనియా చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్‌కట చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య,మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య,మాజీ ఎంపిటిసి మ్యాక రమేష్, పీరాల లింగమూర్తి,యండి అక్బర్,కరేంటోతు రవి,సింగిల్ విండో ఉపాధ్యక్షులు భూపతి ముకుందరెడ్డి, మునిరాజు, యూత్ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో..**

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధి జన్మదినం పురస్కరించుకోని శుక్రవారం చిన్నశంకరంపేటలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ పండ్లను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి వెంకట్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

### ఘనంగా పెద్దమ్మ అమ్మవారికి బోనాలు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని బిజివెంకటాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ అమ్మవారికి శుక్రవారం రెండవ వార్షికోత్సవం సందర్భంగా పెద్దఎత్తున మహిళలు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివసత్తులు పూనకాలు, ఆడపడుచులు బోనాలతో ఊరేగింపుగా దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీల మంజులరమేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈ బోనాల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల యూత్ ప్రధాన కార్యదర్శి చెక్కల పరమేశ్వర్‌ముదిరాజ్, చెక్కల నరేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు సమగ్ర సస్యరక్షణపై శిక్షణ

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో రైతులకు సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు పంటలను ఆశించే చీడపీడలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏడిఏ అనిల్‌కుమార్, సమగ్ర సస్యరక్షణ సహాయాధికారిణి నీలారాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నలో వచ్చే చీడపీడలపై సమగ్ర సస్యరక్షణపై అవగాహన కలిగివుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి.వసంతరావు, స్థానిక సర్పంచ్ మొగిలి లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓలు శరణ్య, గ్రామ రైతులు కిష్టయ్య, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### బివిఆర్ఐటిలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు


ప్రీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు

**నర్సాపూర్,డిసెంబర్ 9, ప్రభాతవార్త**

నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ అధ్వర్యంలోప్రీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు పాటలు పాడుతూ ,నృత్యాలు చేస్తు తమ ఆట పాటలతో అందరిని అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు పుట్టుక గురించి మరియు ఆయన జీవన విదానాలను కొనియాడారు. ఆయన జీవితం అందరికి ఆదర్శమని వివరించారు. అనంతరం స్టూడెంట్ నాయకులు రాజుకుమార్ క్రిస్టమస్ సందేశాన్ని చదివి వినిపించారు. ఈమేరకు బివిఆర్ఐటి లో ఘనంగా ప్రీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాలన డాక్టర్ లక్ష్మిప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు బహుమతుల అందజేత


దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ మరియు సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులైన విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించగా లయన్స్‌క్లబ్ 320డి ఆర్థిక సహకారంతో సమకూర్చిన బహుమతులను రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపడానికి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగులైన విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా పట్టుదలతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల తెరాస పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కో-ఆర్డినేటర్ రంగనాథరావు, లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు బుద్ద నాగరాజు, దివ్యాంగుల మండల అధ్యక్షుడు దేవదానం, కార్యదర్శి కామల్ల భూమయ్య, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షుడు నేతి శంకర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటకిరణ్, లయన్స్‌క్లబ్ సభ్యులు వేణు, కుమార్, ఐఈఆర్‌పిఎస్‌లు ఎ.కరుణాకర్, ఎస్. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**నర్సాపూర్,డిసెంబర్ 9 .ప్రభాతవార్త.** నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామశివారలోని నూతనంగా నిర్మించిన ఫం క్షన్ హాల్ ను శుక్రవారం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి ముఖ్య అతి థిగా హాజరై ప్రారంబించారు. శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, పిఏసి ఎస్ చైర్మన్ వెంట్రామ్‌రెడ్డి, టిఆర్ఎస్ శివ్వంపేట మండల అధ్యక్షులు రమణగౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగధర్. గొల్లపల్లి సర్పంచ్ బోయిని కృష్ణ, ఫంక్షన్ హాల్ యజమాని లక్ష్మిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు మల్లారెడ్డి

### ఫసల్ బీమా అమలు చేయాలి

**బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు మల్లారెడ్డి**

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలం అయిందని బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆరోపించారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. ఏక కాలంలో రైతులకు లక్ష రుపాయల రుణ మాఫీని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ముఖ్యంత్రిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నప్పటికి రాష్ట్రంలో పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. అనంతరం తహసీల్దార్ మహేందర్ గౌడ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి బోయిని దశరథం, నాయకులు పెంటాగౌడ్, ఆకుల రాజు, మూర్తి అశోక్, ఎల్లం, మపెఅ, నరెష్ తదితరులు పాల్గొన్నారు.

### గోదాము నిర్మాణానికి శంకుస్థాపన


గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో పిఏసిఎస్ గోదాము నిర్మాణానికి శుక్రవారం పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు, తెరాస నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గోదాము నిర్మాణంతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఎరువులు నిల్వ చేయడానికి ఈ గోదాము అనువుగా ఉంటుందన్నారు. పిఏసిఎస్ ద్వారా రైతులకు అనేక సేవలు అందుతున్నాయని, రైతుల అభివృద్ధికి జగదేవ్‌పూర్ పిఏసిఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రైతుబంధు కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, ఉపసర్పంచ్ అయిలయ్య, ఆత్మ డైరెక్టర్ అయిలం, గ్రామ తెరాస అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తెరాస నాయకులు దయానందరెడ్డి, శ్రీకాంత్, కర్ణాకర్‌రెడ్డి, మల్లేశం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయనున్న బిఆర్ఎస్ పార్టీ

**-మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):**

తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను దేశ వ్యాప్తంగా విస్తరింపజేసే సత్తా కలిగిన వ్యక్తి సిఎం కెసిఆర్ అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల దశ దిశ మార్చుతుందన్నారు. భారత రాష్ట్ర సమితి నేడు ఆవిర్భవించడం శుభపరిణామమన్నారు. 2001లో సిఎం కెసిఆర్ ఒక్కడుగా టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అనతికాలంలోనే తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ దేశంలోనే ఆదర్శనీయ సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కెసిఆర్ ఎంత చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారో దేశ అభివృద్ధి పట్ల అంతే సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. దేశంలో మెజారిటీ ప్రజల జీవనాధారమైన వ్యవసాయ విధానాలపై కెసిఆర్ ఎంతో దీర్ఘకాలిక లక్ష్యంతో ఒక ప్రత్యామ్నాయ ఎజెండాను దేశ ప్రజల ముందు పెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా కరెంటు, సాగునీటి వినియోగం, రవాణా వ్యవస్థ, ఆర్థిక పరిస్థితుల పట్ల చాలా సునిశితమైన అవగాహనతో కెసిఆర్ దేశ ప్రజల ముందు తనదైన అభివృద్ధి నమూనాను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనేక మతాల, కులాల, సంస్కృతుల సమ్మేళనం అయిన భారత దేశ సంస్కృతిని కాపాడుతూనే ప్రపంచ ఆర్థిక విధానాలకు అనుగుణంగా భారతదేశం అభివృద్ధికి ప్రపంచంలో ఒక గొప్ప ఆర్థిక శక్తిగా భారత దేశాన్ని నిలిపే దిశగా ప్రణాళికలు వేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలుచేస్తున్న పథకాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందని ఆరోపించారు. తెలంగాణ పోరాటంలో ప్రజలు ఏ విధమైన సహాయ సహకారాలు అందించారో భారత దేశ దశ దిశను మార్చే ప్రయత్నం చేస్తున్న ఈ సందర్భంలో కూడా సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. ప్రజల కేంద్రంగా అభివృద్ధి ఎజెండాగా వస్తున్న బిఆర్ఎస్‌కు అపూర్వమైన స్పందన దేశ ప్రజల నుండి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### టేబుళ్లు, కుర్చీల బహూకరణ

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలోని మహిళా భవనానికి ఆ గ్రామ సర్పం చి లక్ష్మణ్, ఎంపీటీసీ శివకుమార్, పాలకవర్గ సభ్యులతో కలిసి స్వంత డబ్బులతో టెబుల్,50 కుర్చిలను వారికి అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనురాధ, పాలకవర్గం సభ్యులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


రుద్రారంలో కుర్చీలను బహూకరిస్తున్న సర్పంచి లక్ష్మణ్, ఎంపీటీసీ శివకుమార్


విజేతలకు పతకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

### విద్యార్థులకు ప్రేరణ కలిగించేది ఉపాధ్యాయులే

**ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**మిరుదొడ్డి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** విద్యార్థులకు ప్రేరణ కలిగించేది ఉపాధ్యాయులేనని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీల రాష్ట్ర స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో విజయం సాధించిన అరుగురు విద్యార్థినిలకు బంగారు రజత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ఎంఈఓ జోగు ప్రభుదాస్, ప్రిన్సిపల్ స్వర్ణలతో కలిసి అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేష భాష నడవడి విద్యార్థులపై ప్రభావం ఉంటుందని ఉపాధ్యాయ సిబ్బంది మంచి నడవడి క్రమశిక్షణతో కూడిన సంస్కృతిని సాంప్రదాయాలను పాటించాలన్నారు. విద్యార్థులు కరాటే విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు పథకాలు రావడం కృషి వెనుక పీఈటిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తానని తెలిపారు. పాఠశాల సిబ్బంది, బిజెపి శ్రేణులు దేవరాజు, అంబటి బాలేష్‌గౌడ్, చింత సంతోష్, మద్దెల రోశయ్య, అమర్ కదారి యాదగిరి, నక్క నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన చిన్నారుల నృత్యాలు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిడ్స్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా తరగతుల విద్యార్థిని, విద్యార్థులు వివిధ పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు తల్లిదండ్రులను అబ్బురపరిచాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్యాలు చేసి ఉపాధ్యాయుల, చూపరుల మన్ననలు పొందారు. అనంతరం ప్రతిభచాటిన చిన్నారులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జానెట్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కర్ణాకర్, కవిత, ఇబ్రహీం, రమేష్, రేణు, జోసఫిన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ప్రమాద వశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామంలో శుక్రవారం చోటు చేసు కుంది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన మహిపాల్(30), వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుం బాన్ని పోషిస్తున్నాడు. అతనికి భార్య కవిత, ఆరు సంవత్సరాలు ఉన్న కొడుకు దాసు, ఐదు సంవత్సరాల కూతురు రితిషలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన రాంరెడ్డి పొలం వద్ద వ్యవసాయ పనులు చేసు కుంటూ ఉండేవాడు. రోజూ మాదిరిలాగానే ఉదయం వ్యవసాయ పనులకు వెళ్తున్నానని, ఇంట్లో చెప్పి వెళ్లాడు. మహిపాల్ పోలానికి నీరు పెట్టడానికి శ్యాములు అనే వ్యక్తి సహయంతో చెరువులో దిగి మోటారును బిగిస్తుండగా ప్రమాదవశాత్తు మహిపాల్ కాలుజారి చెరువులో పడిపోయాడు. ఇది గమనించిన శ్యాములు బయటకు తియడానికి ప్రయత్నించగా మహిపాల్ అప్పటికే నిటిలో మునిగిపోయాడు. స్థానికుల సహయంతో మృతదేహన్ని బయటకు తిసినట్లు వారు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతుని భార్య కవిత ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయాలి

**చిన్నకోడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతులకు పూర్తి రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రావ్ అదేశాలతో శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలన్నారు. టిఆర్ఎస్ సర్కారు రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతుల సమస్యలపై బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి, కిసాన్ మోర్చా నాయకులు అక్కి సంతోష్‌కుమార్, బసవరాజ్ మహేష్, భూమేష్‌గౌడ్, శంకర్ బాబు, తిరుపతి, రవీందర్, సాయికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు


నామినికి చెక్కును అందచేస్తున్న రేవంత్‌రెడ్డి, గీతారెడ్డి

## మృతుడి కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కు అందజేత

**న్యాల్‌కల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మృతి చెందిన కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉన్న వ్యక్తి కుటుంబానికి ఆ పార్టీ ఆపన్న హస్తం అందించింది. మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చెందిన లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తగా సేవలందిస్తున్నాడు. ఇటీవల లక్ష్మణ్ మృతి చెందడంతో శుక్రవారం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురష్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మృతుడు లక్ష్మణ్ భార్య లక్ష్మికు టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి కలిసి 2లక్షల రూపాయల చెక్కును అందించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, నాయకులు మాణిక్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

## క్విజ్‌లో గీతమ్ విద్యార్థులకు బహుమతి


బహుమతి అందుకున్న విద్యార్థులను అభినందిస్తున్న గీతం బాధ్యులు

**పటాన్‌చెరువు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బిట్స్ ప్రాంగణంలో జాతీయస్థాయిలో మెక్ మావెరిక్ బైఆటమ్స్ పేరిట నిర్వహించిన క్విజ్ పోటీల్లో గీతం విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీల్లో గీతం విద్యార్థులు బీటెక్ మొదటి ఏడాది విద్యార్థులు బి.సాయిశ్రియ నాయుడు (సీఎస్ఈ), ప్రీతీష్ (ఈఈసీఈ)లే ద్వితీయ బహుమతులు అందుకున్నట్లు గీతం ఇన్నోవేషన్ సెంటర్ సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థులను గీతం హైదాబాద్ అదనపు ఉపకులపతి ప్రొ. డీఎస్‌రావు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## దివ్యాంగుల కార్యాలయం ప్రారంభం



దివ్యాంగులకు ఆటోను బహుకరిస్తున్న పులిమామిడి రాజు

**సదాశివపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దివ్యాంగుల కార్యాలయాన్ని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ పులిమామిడి రాజు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రాజు మాట్లాడుతూ దివ్యాంగులకు ఎలాంటి సహయమైన తాను ముందుంటానని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కొసమై వృద్దులకు, గర్భిణీలకు ఉచిత రవాణా సౌకర్యం కోసమై సొంత డబ్బుతో ఆటోను బహుకరించారు. దివ్యాంగుల పట్టణ అధ్యక్షులు సంగమేశ్వర్ పులిమామిడి రాజుకు తమ సంఘం తరపున సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోపాల్, శేఖర్, జనరల్ సెక్రెటరి విఠల్, జాయింట్ సెక్రెటరి బలరాం, సంగప్ప, నర్సిములు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్నే కలుషితం చేయాలని చూస్తున్న సిఎం

### -టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్


పట్టణంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం అధ్వర్యంలో శుక్రవారం బిజెవైఎం మద్దతుతో లిక్కర్ మాఫియాపై శాంతియుతంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ కేసిఆర్ కుటుంబం యావత్ తెలంగాణ ప్రజలను నయవంచకకు గురిచేసి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో విచ్చల విడిగా బెల్టు షాపులను ప్రోత్సహిస్తునే తెలంగాణ ప్రజలను డబ్బులకు ఓట్లు వేసే వ్యాపారులుగా తయ్యారు చేయడం చాలా దుర్మార్గం. ప్రజలు అడగకపోయిన పనికి మాలిన హామీలిచ్చి తెలంగాణ యువతను నిరుద్యోగులుగా, సోమరులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కల్వకుంట్ల కవిత ఒక మహిళ అయ్యుండి డిల్లీ లిక్కర్ మాఫియాలో పేరు ప్రస్తావనకు రావడం సిగ్గుచేటని తండ్రి కూతురు కలిసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని డిల్లిలో తాకట్టు పెట్టి అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పించుకుందామని చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెస్తారని కవితను ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఎఫ్ రాష్ట్ర నాయకులు సందీప్‌పాటిల్, జిల్లా ఇంచార్జి బ్రహ్మజీ, మండల అధ్యక్షులు అనిల్, బిజెవైఎం నాయకులు, శ్రీకాంత్, కుమార్, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ప్రమాద బీమా చెక్కులు అందజేత

**హత్నూర, డిసెంబర్ 9. ప్రభాతవార్త:** శుక్రవారం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రమాద బీమా చెక్కులను గాంధీ ఐడియాలజీ సెంటర్లో హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన కాలాలి శంకర్ గౌడ్, బర్రెంకుల రాములు లకు చెక్కులను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్యాల మాజీ సర్పంచ్ సత్యం, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మనిదీప్, గ్రామ అధ్యక్షులు వెంకటేశం, నారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీ ప్రమాద బీమా చెక్కులను అందజేస్తున్న దృశ్యం


జహీరాబాద్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచుతున్న కాంగ్రెస్ నాయకులు


జహీరాబాద్‌లో కేక్‌ను కట్ చేస్తున్న టిపిసిసి సభ్యులు నరోత్తం


జిన్నారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం


ఝరాసంగంలో సోనియా జన్మదినాన్ని జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోగల పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మాజీ మంత్రి గీతారెడ్డి సూచనల మేరకు బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. అక్కడి నుంచి ప్రభుత్వం ఆస్పత్రికిచేరుకుని రోగులకు పడ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, పి.నర్సింహారెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు నరేష్‌కుమార్, నాయకులు అక్బర్ హుసేన్, బి గోపాల్, భీమాశంకర్, రాజు నాయక్,న మల్లికార్జున్, రవి చవాన్, రాజు యాదవ్, హన్మంత్‌రెడ్డి, శేఖర్, జగన్, నగేశ్, నిజాం సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**నరోత్తం ఆధ్వర్యంలో...**
సోనియా గాంధీ జన్మదిన వేడుకలను టిపిసిసి సభ్యులు వై.నరోత్తం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు యం మోహన్‌రెడ్డి, పి నాగిశెట్టి, మైనోద్దిన్, యండి యూసుఫ్, విఠల్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, సతీష్, అశోక్, గఫార్, రాజేందర్, పండరి, బిక్కు, సంతోష్, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారంలో...**
**జిన్నారం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ తల్లి, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. జిన్నారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాధరి శంకరయ్య, నాయకులు సాయి యాదవ్, మహేష్, రాజగోని రాజు, యనగండ్ల నరేందర్, విష్ణుమూర్తి చారి, తోట సంజీవ, అశోక్ యాదవ్, వడ్ల నరేష్‌చారి, ప్రశాంత్ పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**
**ఝరాసంగం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను కట్ చేసి ఒకిరికి ఒకరు నోళ్లను తీపిచేసుకున్నారు. అంతకు ముందు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్, జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు ఫక్రుద్దీన్, దత్తు, ఇస్రాహుల్, గోపాల్, స్వరాజన, నర్సింహా యాదవ్, భరత్, ఉమాకాంత్, సురేష్‌కుమార్, ఓంకార్ పాటిల్, శివకుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే బుద్ది చెబుతాం

### -బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మంత్రి, ఎమ్మెల్యేలపై భారతీయ జనతా పార్టీ నాయకులు అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని, తీరు మార్చుకోకుంటే బుద్ధి చెప్పడం తథ్యమని బిఆర్ఎస్ నాయకులు బండి మోహన్, ఇజ్రాయిల్ బాబిలు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని అని బిజెపి నాయకులు జంగంగోపి వచ్చి ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఉరుకునేది లేదని హెచ్చరించారు. జంగం గోపి అవగాహన రహితంగా మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యేలను దూషించడం ఏమిటని ప్రశ్నించారు. కరోనా కష్ట కాలంలో అడ్రస్ లేకుండా పోయిన జంగం గోపి ఇప్పుడొచ్చి తన ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు 77కోట్ల 60లక్షల రూపాయలతో వివిధ అభివృద్ది పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. బిజెపిలోనే దిక్కులేని జంగం గోపికి ఇతరులపై మాట్లాడే అర్హత ఎక్కడిని ప్రశ్నించారు.

## ప్రణిళక సంఘం వైస్‌చైర్మన్‌కు శుభాకాంక్షలు

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** టిఆర్ఎస్‌ను భారతీయ రాష్ట్ర సమితి పార్టీగా(బిఆర్ఎస్)గా గుర్తింపు వచ్చేలా ప్రణాళిక సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఎనలేని కృషి చేసి సఫలీకృతులయ్యారని సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మారిన సందర్భాన్ని పురష్కరించుకుని ఢీల్లీ వసంత్ హైద్రాబాద్‌లో వినోద్‌కుమార్‌ను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ సాకారానికి టిఆర్ఎస్ చేసిన కృషి ఎనలేనిదని, తెలంగాణలో ఆదర్శంగా పాలన సాగుతోందని, దేశాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పార్టీని జాతీయ పార్టీగా మార్చడం అభినందనీయమన్నారు. వచ్చే రోజుల్లో దేశ నిర్మాణానికై గ్రామాల స్వయం సమృద్ధి కోసం బిఆర్ఎస్ చేపట్టాల్సిన పాత్రపై వినోద్‌కుమార్‌తో చర్చించినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు.

## డాక్టర్ వైద్యనాథ్‌కు జాతీయ బుద్ధ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా టిజిఎఓ స్వచ్ఛంద సేవకుడు డాక్టర్ డి వైద్యనాథ్‌కు ప్రతిష్టాత్మక అవార్డు బుద్ధ జాతీయ ఫెలోషిప్-2022 కు ఎంపికయ్యారు. డిసెంబర్ 11న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ సౌత్ జోన్ ఆర్గనైజర్ కార్యదర్శి జితేందర్ మను ఒక ప్రకటనలో విడుదల చేశారు. బహుజన సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ డిగ్గెరి వైద్యనాథ్ విస్తృతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. అనాథలు, వృద్ధులకు చేయూతనివ్వడంతో పాటు కరోనా విపత్కార పరిస్థితుల్లో సామాజిక బాధ్యతగా ముందుకువచ్చి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగానూ ఈ అవార్డుకు ఎంపికైనట్లు జితేందర్ తెలియజేశారు.

# తండా రోడ్లకు రూ. 30 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజవర్గంలోని 21 తండాలకు బి.టి.రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖేడ్ ప్రాంతంలోని తండాలకు బిటి రోడ్లకు సిఎం కేసీఆర్ రూ.30 కోట్లు కేటాయించారన్నారు. గిరిజనులకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తండాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటుచేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదేనన్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మిషన్ భగీరథ పథకం కింద ప్రతి గ్రామానికి తాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. అలాగే నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు చదువుకునేందుకు గతంతో సిద్దిపేట, హత్నూర గురుకుల పాఠశాలలకు వెళ్లేవారని ఇపుడు నారాయణఖేడ్‌లోనే బీసీ,ఎ స్టీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒక్కో విద్యార్థికి రూ.1లక్ష 20 వేల ప్రభుత్వం చెల్లింస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు రోషన్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రుబినా బేగం నజీబ్, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహన్ , తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తిమ్మక్క చెరువు కట్టపై ఎమ్మెల్యే సొంత నిధులు రూ. 20లక్షలతో దుకాణాల సముదాయం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు అభ్యున్నతికై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉచితంగా చేప పిల్లలను అందుస్తున్నారని గుర్తు చేశారు. కొత్తగా నిర్మిస్తున్న భవనంలో రెండు దుకాణాలు, స్టోరేజి సదుపాయంతో కూడిన గదిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పట్టణ ప్రముఖులు నివర్థిదేవ్, ఎట్టయ్య, తులసిదాస్, మత్స్యకారులు పాల్గొన్నారు.

**మహిళా సమాఖ్య భవనం అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన**

**పటాన్‌చెరువు, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
మండలంలోని ముత్తంగి గ్రామంలోని న్యూటౌన్ కాలనీలో మహిళా సమాఖ్య భవనంలో అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామంలో అదనపు గదులు నిర్మించేందుకు జివిఆర్ ఎంటర్‌ప్రైజస్ సౌజన్యంతో 10 లక్షలు, పరికరాలకోసం 1లక్ష 50వేల రూపాయలను సొంత నిధులను వ్యయం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు పొదుపు చేస్తే కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడతాయన్నారు. స్వయం సహాయక సంఘాలు మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆర్థిక క్రమ శిక్షణకై ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక భద్రతను కల్పించడంతోపాటు సమాజ సమస్యలపై అవగాహన కల్పించాలని సంఘం బాధ్యులకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు స్వన్న శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు మెరాజ్ ఖాన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మత్స్యకారులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


మాట్లాడుతన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

## చెత్తను వేరు చేయకపోతే రకరకాల వ్యాధులు

### తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**రామచంద్రాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ 2023లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి శుక్రవారం విద్యుత్‌నగర్ 3వ వార్డులోని డ్వాక్రా మహిళల భవనంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తి, హనికరమైన చెత్త వేరు చేయకపోతే వివిధ రకాల వ్యాధులు కాన్సర్, కడుపునొప్పి, తలనొప్పి, డెండు దోమలు, డెంగి వ్యాధి, ఈజిప్ట దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. భూమి కాలుష్యం, భూగర్భ జలాలు కాలుష్యం అవుతాయని తెలిపారు. నీటి వాయి కాలుష్యం అనేక రకాలైన ఇబ్బందులు ఎదురుఅవుతాయని చెప్పారు. తడి చెత్త నుండి ఎరువు తయారు చేయాలి, సేకరించిన పొడి చెత్తను ప్రతి మంగళవారం, శుక్రవారం రోజు డిఆర్సిసి సెంటర్లలో ఇచ్చేందుకు చర్చించడం జరిగిందని అన్నారు. డ్వాక్రా మహిళలచే సేకరించిన పొడిచెత్తను డిఆర్సీసీ సెంటర్లలో ఇచ్చేందుకు తీర్మానించారు. తడి చెత్తను కంపోస్టింగ్ చేస్తామని ఆయన తెలిపారు. కిచెన్ గార్డెన్లను తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంటన ఎం రామచంద్రయ్య, డ్వాక్రా మహిళలు, అర్పిలు, మున్సిపల్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు



**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్‌ల నియామకానికిగాను నిర్వహిస్తున్న దేహదారుడ్య పరీక్షలు రెండవరోజు కొనసాగాయి. సంగారెడ్డిలోని గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ రమణకుమార్ ఆధ్వర్యంలో దేహదారుడ్య పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. శుక్రవారం 800 మంది పురుషలకుగాను 672 మంది హాజరైనట్లు ఎస్పీ వివరించారు. హాజరైన అభ్యర్థుల్లో 264 మంది ఫైనల్ రాత పరీక్షకు అర్హత సాధించగా 408 మంది అనుత్తీర్ణులయినట్లు ఎస్‌పి పేర్కొన్నారు. వీరు నిరుత్సాహానికి గురికాకుండా ప్రభుత్వం వెలువరిస్తున్న ఇతర కాంపిటేసన్ పరీక్షల్లో పాల్గొని తమ సత్తా చాటుకోవాలని ఎస్‌పి యం రమణకుమార్ సూచించారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**వెల్దుర్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన శ్రీధర్‌రెడ్డి స్వామి స్వగృహంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంత స్వాములు, భక్తులు పాల్గొని పద్దెనిమిది మెట్లను అలంకరించారు. పూలు, పండ్లతో అలంకరించి పసుపు కుంకుమలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి కీర్తనలతో నృత్యాలు చేశారు. భక్తులు, ప్రజలు మహా పడిపూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో చత్తీస్‌ఘడ్ వాసి మృతి

**పటాన్‌చెరువు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** పొట్ట చేతపట్టుకుని ఉపాధి కోసం వలస వచ్చిన చత్తీస్‌ఘడ్ నివాసి రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం రాత్రికి జరిగింది. ఎస్ఐ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం...చత్తీస్‌ఘడ్ రాష్టం బిల్లాస్పూర్ జిల్లాకు చెందిన దీపక్ సూర్యవంశీ (21) భార్య రాణి, ఏడునెలల చిన్నారితో కలిసి బతుకుదెరువు కోసం పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇస్నాపూర్‌కు వలస వచ్చాడు. ఇస్నాపూర్‌లో నిర్మిస్తున్న హైనెస్ట్ ఆపార్ట్‌మెంట్‌లో కూలీగా పనులు చేసుకుంటున్నారు. ఈ నెల 8న సాయంత్రం కుమారుడికి ఆరోగ్యం బాగలేకపోవడంతో భార్య రాణితో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలోని ఓ క్లీనిక్‌లో చికిత్స చేయించి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద అటుగా ఆజాగ్రత్తగా వేగంగా దూసుకువస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనం దీపక్ సూర్యను ఢీకొంది. ఈ ప్రమాదంతో గాయపడిన దీపక్‌ను వెంటనే 108 వాహనంలో పటాన్‌చెరువులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే దీపక్ మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. రాణి ఫిర్యాదు మేరకు శుక్రవారరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## సంగారెడ్డిలో వివాహిత అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 9,ప్రభాతవార్త:** పుట్టింటినుంచి మెట్టినింటికి వెళుతున్న వివాహిత అదృశ్యమైన సంఘటన సంగారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ ఎస్.శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం...సంగారెడ్డి పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన శైలజ(20) నల్లగొండకు చెందిన శాంతయ్యతో వివాహం జరిగింది. అత్తారింటి నుంచి నవంబరు 25న పుట్టిల్లయిన సంగారెడ్డికి చేరుకుంది. రెండు రోజులు పుట్టింట్లో ఉన్న శైలజ నవంబరు 28న అత్తారింటికి వెళ్లేందుకు తల్లి ఇప్ప పోచమ్మతో కలిసి ఆటోలో సంగారెడ్డిలోకి కొత్త బస్టాండ్‌కు బయలేదేరింది. కాగా బస్టాండు ఎదుట ఉన్న నందిని టిఫిన్ సెంటర్ వద్ద శైలజను దించేసి తల్లి ఆటోలో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లింది. మరుసటి రోజు(29 నవంబరు)న అల్లుడు శాంతయ్య అత్తగారైన పోచమ్మకు ఫోన్ చేసి శైలజ ఇంటికి రాలేదని తెలుపగా శైలజ తప్పిపోయినట్లు తల్లి గుర్తించిదన్నారు. బంధువులు, సన్నిహితుల వద్ద అచూకి కోసం చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో గురువారం రాత్రికి పట్టణ ఠాణాలో తల్లి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అదృశ్యమైన వివాహిత అచూకి తెలిస్తే సంగారెడ్డి పట్టణ ఠాణా 08455-276333, ఎస్ఐ 8712656718కు సమాచారం అందించాలని ఎస్ఐ యస్ శ్రీధర్‌రెడ్డి వివరించారు.

## మద్యం, గంజాయి తరలిస్తున్న రెండు వాహనాలు సీజ్

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** గోవా నుంచి అక్రమంగా మత్తుపదార్థాలను తరలిస్తున్న రెండు ట్రావెల్ బస్సులను శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు స్వాధీనంచేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం జహీరాబాద్ పట్టణంలో జరిగింది. ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం...గోవా నుంచి జింగ్ ట్రావెల్స్(ఎపి 39 టిసి 1111)లో డ్రైవర్ మద్యం సీసాలను తరలిస్తుండగా చిరాగ్‌పల్లి వద్ద గల ప్రొహిబిషన్ చెక్ పోస్టు వద్ద నమ్మ దగిన సమాచారం ఉండటంతో ట్రావెల్స్ బస్సును తనిఖీ చేశారు. బస్సులో డ్రైవర్ సీటు వెనుకాల 22 మద్యం సీసాలు (ఒక్కో సీసా 2 లీటర్లు) లభించాయన్నారు. డ్రైవర్ ఎండి జబ్బార్‌తో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

**మరో ట్రావెల్స్‌లో గంజాయి చాక్లెట్లు...**

గోవా నుంచి వస్తున్న ట్రావెల్‌లో ఎక్సైజ్ పోలీసులు మద్యం సీసాలను స్వాధీనం చేసుకోగా మరో ట్రావెల్‌లో తరలుతున్న 15 గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి చాక్లెట్‌లను తరలిస్తున్న ఉమాకాంత్‌ని అదుపులోకి తీసుకుని ట్రావెల్స్‌ను సీజ్ చేశామన్నారు. కార్యక్రమంలో సిఐ హెచ్‌ఏ మోహన్‌కుమార్, హెచ్‌సిలు యండి అలీం, విఠల్, ఇసిలు డి మల్కయ్య, అమ్మతుల్ కరీంలు పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో ట్రావెల్స్‌లో మద్యం తరలిస్తున్న వ్యక్తి